మద్యం దుకాణం పెట్టొద్దని మహిళల ఆందోళన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని సతివాడ గ్రామంలో మద్యం దుకాణం పెట్టొద్దని డిమాండ్ చేస్తూ మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. గ్రామంలోని రెల్లిపేటలో మద్యం దుకాణం పెట్టడం వల్ల వందలాది కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తగా మంజూరైన దుకాణం తమ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే సహించేది లేదని మహిళలు స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే గ్రీవెన్సులో ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు స్పందించి, రెల్లిపేటలో మద్యం దుకాణం ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అశేష జనవాహిని నడుమ సిరిమాను సంబరం

(విశాలాంధ్ర-విజయనగరం టౌన్, అర్బన్, పోర్ట్)

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం అశేష జన వాహిని మధ్య వైభవంగా జరిగింది. ఆలయ సిరిమాను పూజారి బంటుపల్లి వెంకట్రావు అమ్మవారికి ప్రతి రూపంగా సిరిమాను అధిరోహించి భక్తులకు ఆశీస్సులు అందించారు. సిరిమాను రథం నడక మధ్యాహ్నం 3.43 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5.30 గంటలకు ముగిసింది. ఈ అపూర్వ ఘట్టాన్ని లక్షలాదిమంది భక్తులు తిలకించి పరవశించిపోయారు. గత రెండు మూడు రోజులగా విజయనగరం ఉత్సవాలు, శ్రీ పైడితల్లమ్మ జాతర మహోత్సవాలు కలిసి రావడంతో పట్టణంలో ఉన్న అన్ని చిరు వీధుల సైతం పండగ వాతావరణం కనబడింది ఎటు చూసినా ఇసకేస్తే ఇసుకరాలనంత జనాభా అన్ని ప్రాంతాల్లో కనబడ్డారు ఎన్నో ఏళ్లగా వస్తున్న పైడితల్లమ్మ జాతర పండగకు విశేష ఆదరణ ఉండడంతో దూర ప్రాంతాల్లో ఉండే భక్తుల సైతం అమ్మవారి జాతర చూసేందుకు ఘట్టాలతో పాటు తమ మొక్కు బడులను చెల్లించుకున్నారు. మంగళ వారం జరిగిన సినిమాను కార్యక్రమంలో.రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు సిరిమాను రథం వెంట ఉండి ఆద్యంతమూ నడిపించారు. కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమ్మవారి సిరిమానోత్సవాన్ని పూసపాటి వంశీయులు, పైడితల్లి ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతి రాజు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజు, సుధా గజపతి, ఊర్మిళగజపతి, ఇతర రాజ కుటుంబీకులు ఎప్పటిలాగే కోట బురుజు పైనుంచి తిలకించారు. వీరితోపాటు మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ ఎంపి భరత్, నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి, ఉండి ఎంఎల్ఏ ఆర్.రఘురామకృష్ణరాజుతదితర ప్రముఖులు సిరిమానోత్సవాన్ని వీక్షించారు. రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తమ కుటుంబంతో కలిసి డిసిసిబి వద్ద ఆసీనులై ఉత్సవాన్ని తిలకించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఇతర పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా యంత్రాంగం కృషి ఫలితంగా సిరిమానోత్సవం అత్యంత ఘనంగా, సంప్రదాయ బద్ధంగా, ప్రశాంతంగా పూర్తయింది.

అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించిన మంత్రి కొండపల్లి

విజయనగరం అర్బన్ : శ్రీ పైడితల్లి అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయన కుటుంబ సమేతంగా మంగళవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమ్మవారికి పట్టు వస్త్రాలను

సమర్పించే అవకాశం దక్కడం తన అదృష్టం అని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, సిరిమానోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఉత్సవాల్లో స్వయంగా పాల్గొనే అవకాశం రావడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఉత్సవాల ఏర్పాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

పైడిమాంబను దర్శించుకున్న మంత్రి గుమ్మడి సంధ్యారాణి



శ్రీ పైడితల్లి అమ్మవారిని రాష్ట్ర గిరిజన, స్త్రీ సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ పూజారులు అధికార లాంచనాలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అమ్మవారు శక్తినివ్వాలని కోరారు. పైడితల్లి సిరిమానోత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగ ప్రకటించినందున, ఆ మేరకు భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

శ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ : ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోర్కెలు తీర్చే కల్పవల్లి విజయనగరం శ్రీ పైడితల్లి అమ్మవారిని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళలలిత కుమారి మంగళవారం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్డియే ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తనిఖీలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో అక్టోబరు 15న శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా పట్టణంలోని కోట, ఆలయం, కోట జంక్షన్, మూడు లాంతర్లు, ఇతర ముఖ్య కూడళ్లలో ఆర్ ఐ టి. భగవాన్ ఆధ్వర్యంలో బాంబ్ స్క్వాడ్ బృందాలు, డాగ్ స్క్వాడ్ బృందాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.

సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు
సమితి లెవల్ కు ఎంపికైన కౌముది విద్యార్థి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట మండల కేంద్రంలో కౌముది గ్లోబల్ పాఠశాల లో శ్రీ సత్యసాయి సేవ సమితి వారు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో కౌముది విద్యార్థి షణ్ముఖ సత్య మనోజ్ సమితి లెవెల్ వ్యాసరచన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం శాంతి మహంతి తెలియజేశారు ఈ సందర్భంగా మనోజ్ ను అభినందించి తదుపరి జరగబోయే సమితి లెవెల్లో కూడా ప్రథమ స్థానం గెలుపొందాలని ఆకాంక్షించారు.

జాతరలో అవయవదాన ప్రచారం

విశాలాంధ్ర-విజయనగరం పోర్ట్: నగరానికి చెందిన వైద్య దంపతులు డాక్టర్ వెంకటేశ్వరరావు, పద్మావతి అవయవదానంపై వినూత్నంగా అవగాహన కల్పించారు. జారతకు లక్షలాది మంది వస్తారని, అవయవదానం ఆవశ్యకత తెలియజేసేందుకు ఇలాంటి వేదిక సరైందని భావించి దంపతులిద్దరూ మంగళవారం సాయంత్రం ప్లకార్డులు పట్టుకొని జాతర మధ్యలో తిరుగుతూ యువతను చైతన్యపర్చారు. మరొకరికి ప్రాణదానం చేయవచ్చునని యువతకు వివరించారు.

గొంపవీధిలో ప్రసాద పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు విజయ నగరం కల్పవల్లి పైడితల్లి అమ్మవారి పండగ సందర్భంగా రెండు రోజులపాటు అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ కొత్తపేట గొంపవీధిలో గొంప రాము, రీసు గుణ, పట్నాల వెంకటేష్, సమ్మింగి సింహాద్రి, బుత్తుల బుల్లి, నక్క సూర్యనారాయణ ఆధ్వర్యం సిరిమాను తిరుగుతున్న సమ యంలో పులిహోర, జల ప్రసాదం పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గొంప హరి, రీసు ఎర్రయ్య, నాగరాజు, కొలుసు బాలు పాల్గొన్నారు.

జిల్లా ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా అప్పలకొండ ఎన్నిక

విశాలాంధ్ర-బొబ్బిలి : స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఏపీ గవర్నమెంట్ ఐటిఐ /డిఎల్‌టిసి ల స్టాఫ్ అసోసియేషన్ విజయనగరం జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికలు నిర్వహించారు. జిల్లా కి సంబంధించి అధ్యక్షులుగా బి.అప్పలకొండ ఆఫీస్ సూపరింటెండెంట్ ఉపాధ్యక్షులు(1)గా కె. రాములప్పుడు (డిటిఓ),ఉపాధ్యక్షులు(2)గా డి. శేఖర్ (జూనియర్ అసిస్టెంట్),సెక్రటరీగా టివి గిరి (ప్రిన్సిపాల్),జాయింట్ సెక్రటరీ(1)గా వి శ్రీనివాసరావు (జె.ఏ),జాయింటక్రటరీ(2)గా పివి భాస్కర్ (డిటిఓ), ట్రెజరర్ గా ఏ. రామినాయుడు (సూపరింటెండెంట్), సభ్యులుగా కెయుగంధర్(టిఓ), కె.ఝాన్సీరాణి (జూనియర్ అసిస్టెంట్), బిధనలక్ష్మి (ఆఫీస్ సబర్డినేట్) ఎంచిన్నారావు (జూనియర్ అసిస్టెంట్)గా ఎన్నికైన్నారు. అలాగే బొబ్బిలి ఐటిఐ యూనిట్ ఎన్నికలలోఅధ్యక్షులుగా సిఎచ్ రాజు, సెక్రటరీగా సిఎచ్ ప్రసాద్ ఉపాధ్యక్షలుగా వై మోహన్ ట్రెజరర్ గా స్వర్ణలత ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు. దీనికి ఎలక్షన్ ఆఫీసర్గా స్టేట్ జాయింట్ సెక్రటరీ శ్రీ పి. దేముడు (టి.ఓ)అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అయిన కోట్ల శ్రీనివాసరావు (టి. ఓ), అబ్జర్వర్గా ఏపీ ఎన్జీవో సెక్రటరీ బి. రామారావు, విశ్రాంతి ఉద్యోగులు సంఘ ఉప అధ్యక్షులు కె.సత్యరాజు లు ఆధ్వర్యంలో ఎన్నికల జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారి దేవుడు విలేకరులకు తెలిపారు.

గ్రామదేవతల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలరోజులపాటు నిర్వహించే గ్రామదేవతల ఉత్సవాలలో మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మంగళవారం నాడు కాకర్లవీధి సమీపంలో బురదలపోలమ్మ అమ్మవారి తిరువీధి ఘటాన్ని దర్శించుకొని అమ్మవారి సేవలో తరించి ఆశీర్వాదం అందుకున్నారు.ప్రజల కష్టాలను తీర్చి కూటమి ప్రభుత్వం లో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరిగే విధంగా అమ్మవారిని కోరారు.అమ్మవారి తిరువీధి ఘటాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. అమ్మవారి వనంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లుచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కోండ్రు జగదీష్,నంది సూర్య ప్రకాశరావు,ఉరిటి సురేంద్ర, మరిపి జగన్ మోహన్,సమతం శ్రీను,నల్లా శ్రీను,పాలవలస శ్రీను,కాటం శ్రీను,రవీంద్ర,గోపి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

పల్లె పండుగలో అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు



విశాలాంధ్ర-జామి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పంచాయతీలలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంఖుస్థాపనలు మండలంలో కొనసాగుతున్నాయి. మంగళవారం మండల కేంద్రం, మేజర్ పంచాయతీ జామితోపాటు లక్ష్మీపురం, రామభద్రపురం, జెడివలస గ్రామాలలో సిసిరోడ్లుకు శంఖుస్థాపనలు చేసారు. ఎంపిడివో నీలం అప్పలనాయుడు ఆద్వర్యంలో ఈ కార్యక్రమాలలో భాగంగా జామిలో ఉపసర్పంచ్ అల్లుపద్మ కొబ్బరికాయ కొట్టి పనులకు ప్రారంభోత్సవం చేసారు. పంచాయతీకి సంభందించి 15 పనులు మంజూరయ్యాయని, అందుకుగాను రూ.50లక్షలు నిధులుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఈపనులను పంచాయతీ నుంచి సకాలంలో పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. అనంతరం లక్ష్మీపురం, రామభద్రపురం, జెడివలస గ్రామాలలో మండలపార్టీ అధ్యక్షుడు పోలిపర్తి స్వామినాయుడు , ప్రధాన కార్యదర్శిలు వర్రిరమణ, దనియాల పైడిరాజు, మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబు, కొత్తలి సూర్యారావు, గనివాడ ఎర్నాయుడు, గొర్లె ఎర్నాయుడుతో పాటు పలువురు టీడీపీనేతల చేతులమీదుగాశంఖుస్థాపనలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉపాధి ఎపివో కిరణ్మయి, గ్రామ కార్యదర్శులు రమణ, హేమాంజలి, శివకుమారి, ఆయా గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సిబిఎం స్కూల్ అక్రమ రిజిస్ట్రేషన్ ను రద్దు కోరుతూ...

వామపక్ష, ప్రజాసంఘాల నాయకుల వినూత్న నిరసన

మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం సుమారు 110 సంవత్సరాలు చరిత్ర కలిగి అనేకమంది పేద మధ్యతరగతి దళిత కులాలకు చెందిన నిరుపేదలను విలువల తో కూడిన విద్యావంతులను తయారుచేసిన సిబిఎం స్కూలు స్థలము కు సంబంధించి రాష్ట్ర హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండగా భూములు ను తప్పుడు మార్గంలో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసిన స్కూల్ కరెస్పాండెంట్ రత్న కుమార్, కొనుగోలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత తూముల భాస్కరరావు లపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి అరెస్ట్ చేయాలని స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని గత రెండు నెలలుగా ప్రజా సఘాలు. వాము పక్ష పార్టీలు ఆందోళన చేసిన విషయం పాఠకులకు విధేయతమే. గత కొన్ని రోజులుగా సిబిఎం స్కూల్ స్థలం పరిరక్షణ కోసం వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేసిన పట్టించుకోని సంబంధిత శాఖ రెవెన్యూ అధికారులకు జ్ఞానోదయం కలిగించాలని కోరుతూ మంగళవారం పట్టణంలో ఉన్నటువంటి మహాత్మా గాంధీ విగ్రహానికి . వామపక్ష పార్టీలు సిపిఐ. సిపిఎం. ఎమ్మార్పీఎస్. రైతు సంక్షేమ సంఘం. ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఎం నాయకులు పొట్నూరు శంకర్రావు. రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేమిరెడ్డి లక్ష్మి %శీ%నాయుడు. సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. ఎమ్మార్పీఎస్ నాయకులు కాగాన సునీల్ కుమార్. అఖిల భారత విద్యార్థి సమైక్య నాయకులు వి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలభివృద్దే - దేశాభివృద్ధి : ఎమ్మెల్యే కోళ్ల
సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం ఎస్.కోట ఏమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అట్టహాసంగా ప్రారంభించారు.మండలంలోని పాటూరు, వీలుపర్తి గ్రామాలలో మండల నాయకులు గ్రామ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. పాటూరు వీలుపర్తి గ్రామాలలో రూ.30 లక్షలతో నిర్మించబోతున్న సిసి రోడ్డు, డ్రైనేజీలకు నిర్మాణాలకు ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, సీసీ రోడ్డుకు శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని పల్లెలభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే సారి గ్రామ సభలు నిర్వహించి గ్రామంలోని ముఖ్యమైన సమస్య లను అర్జీల రూపంలో తెలుసుకోవడం జరిగిందని,వాటి పరిష్కారం కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 20వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు సుంకరి అప్పారావు, గోగాడ జగన్నాధం నాయుడు,దుల్ల వెంకటరావు, శానాపతి అప్పారావు, గోకెడ భూషణ్,గుంటపల్లి దేముడు నాయుడు, సేనాపతి అప్పారావు,నాగిరెడ్డి ముత్యాలనాయుడు, కోప్పల అప్పారావు, సూర్యం, ముమ్మిలూరి రామచంద్రుడు, భోజంకి మహేష్,జొన్నపల్లి సత్తిబాబు,రుద్ర నాయుడు, ఆయా గ్రామాల సర్పంచులు కొట్యాడ వెంకటలక్ష్మి శానాపతి లీల అధికారులు సచివాలయం సిబ్బంది,కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న, చెరుకు పంటలకు యాజమాన్య పద్ధతులు

విశాలాంధ్ర-బాడంగి: వరి మొక్కజొన్న, చెరుకు పంటలో యాజమాన్య పద్ధతులను వ్యవసాయాధికారి శిరీష రైతులకు తెలియజేశారు. బాడంగి మండల డొంకిని వలస గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం. మంగళవారం ఈ కార్యక్రమంలో రైతులకు వరి, మొక్కజొన్న, చెరుకు పంటల యాజమాన్య పద్ధతులు చెప్పటం జరిగింది. వరి పంటలో ప్రస్తుతం దోమ ఉనికి గమనించి ఉధృతి ఆధారంగా ఎసిఫెట్ లేదా పైమెట్రోజిన్ మందులు వాడాలని సూచించారు. వాతావరణ ప్రతికులా పరిస్థితులు వల్ల మాని పండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రాపికొనాజోలు మందు లీటర్ నీటికి 1. మిల్లీ చొప్పున కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఎఎ జయలక్ష్మి, మురళి కృష్ణ,జడ్పీటీసీ పెద్దింటి రామారావు, సర్పంచ్ కండి రమేష్, ఎంపీటీసీ శ్రీనువాసరావు. సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ తల్లి వారాల పండుగ

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతి నగరం పట్టణంలోని బంగారమ్మ తల్లి వారాల పండుగ మంగళవారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారాల పండగ సందర్భంగా పలు వీధుల్లో అమ్మవారి ప్రభను ఊరేగించారు భక్తులు ఎల్లరు పలు వీధుల్లో ప్రభ కు పుష్పగుచ్చాలు పసుపు కుంకములు ఇచ్చి వారి భక్తిని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ రాము నాయుడు మరియు వార్డు మెంబర్లు భక్తులు వేలాదిమందిగా తరలివచ్చారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

పల్లె పండగలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-డెంకాడ: పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం లోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు మంగళవారం మండలంలోని సింగవరం ,చోల్లంగిపేట గ్రామాల్లో పల్లె పండుగ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం బీటీ రోడ్, సీసీ రోడ్లకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి , ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ శ్రీ కర్రోతు బంగార్రాజు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లోకం మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లెలతోనే రాష్ట్రఅభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో పల్లె పండుగ అనే కార్యక్రమం రూపొందిందని తెలిపారు. ఏటు ఒడ్డుగ్రామానికి ఎలక్షన్ ముందు వచ్చినప్పుడు ఈ రహదారిని బాగు చేస్తానని హామీ ఇచ్చానని దానికి అనుగుణంగా రహదారి నీ బీటీ రోడ్డు వేయడం జరుగుతుందన్నారు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారని మీరందరూ సంతోషంగా ఉండాలని కోరారు. మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగారు రాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు చంద్రన్న బాట అనే కార్యక్రమంతో రోడ్లు నిర్మాణాలు చేశారు.గడిచిన ఐదేళ్ళ పాటు వైసీపీ విధ్వంస పాలన కొనసాగిన తరు వాత, మళ్ళీ మన పల్లెలు అభివృద్ధి బాట పడు తున్నాయి.ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికీ వారం రోజులపాటు నిర్వహించనున్న.పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా సిసిరోడ్లు, బిటి రోడ్లులను శంకుస్థాపనను చేశామన్నారు. పల్లెపండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు ఈ ప్రభుత్వంతో రాష్ట్రంలో శ్రీకారంచుట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజవర్గం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు, ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కరరావు ,పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాఠిరాజు , జనసేన పార్టీ మండల కన్వీనర్ పైల శంకర్,ఎంపీడీవో వై.భవాని , మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్, ప్రతినిధి అప్పారావు, సీనియర్ నాయకులు చిరంజీవి రాజు, చింతపల్లి రామ్మూర్తి,తదితర కూటమినాయకులు,అధికారులు పాల్గొన్నారు.

సారిపల్లిలో పైడితల్లమ్మకు మొక్కులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామంలో శ్రీ పైడితల్లమ్మ వారికి గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మంగళవారం మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి ఘటాలతో గ్రామంలోని వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఘటాలతో అమ్మవారి గుడికి చేరుకుని, చీరలు, పసుపు కుంకుమలు సమర్పించారు. పూజారి కిలారి సతీష్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. విజయనగరంలో ఉత్సవాలు నిర్వహించే రోజుల్లోనే సారిపల్లిలో కూడా పండగ జరుపుకోవడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీ.

చీపురుపల్లి... రూటే సపరేటు...

రాష్ట్రమంతా ప్రారంభమైనా చీపురుపల్లిలో కానరాని పల్లె పండగ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి రూటే సపరేటు.. ఇది వినడానికి సినిమా డైలాగ్ కావచ్చు కానీ.. చీపురుపల్లిలో అధికారులు, పాలకుల తీరు పరిశీలిస్తే అచ్చం ఆ డైలాగ్ కి అచ్చు గుద్దినట్టు సరిపోతుందని పలువురారోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రం మొత్తం మీద ఈనెల 14 నుండి పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించాలని కంకణం కట్టుకున్న సంగతి విధితమే. ఈ విషయం పాలకులకు అధికారులకు ముందే తెలిసినప్పటికీ చీపురుపల్లి మండలంలో అధికారులకు గాని పాలకులకు గాని ఆ విషయం గుర్తుకు రాలేదేమో. రాష్ట్రం మొత్తం పండగ వాతావరణం లో పల్లె పండగ కార్యక్రమాలు ఎక్కడకక్కడ ప్రారంభమైనప్పటికీ చీపురుపల్లి మండలంలో ఏ ఒక్క పంచాయతీలో కూడా ఈ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం గమనార్హం. మాజీ మంత్రిగా,సీనియర్ నేతగా చీపురుపల్లి నుండి ఎన్నికైన కిమిడి కళా వెంకటరావు సొంత నియోజకవర్గం లోని ప్రభుత్వ కార్యక్రమం కనీసం లాంచను చేసుకోపోవడంమండలంలో చర్చగా మారింది. ఈనెల 14 నుండి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా శాశ్వత పనులను గుర్తించి సంక్రాంతి నాటికి వాటిని పూర్తి చేయడం లక్ష్యంతో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమానికి చీపురుపల్లిలో అధికారులు ఎగనామం పెట్టారు. ప్రభుత్వ కార్యక్రమాలకి దుమ్మా కొడితే ప్రజా సమస్యలు ఇంకా ఎక్కడ పరిష్కరిస్తారంటూ పలువురు బహిరంగ దుయ్యపడుతున్నారు. మండల పరిషత్ అధికారుల పర్యవేక్షణలో జరగవలసిన ఈ కార్యక్రమం కనీసం ప్రారంభం కాకపోవడం గమనార్హం. చీపురుపల్లి మండలంలో గల పంచాయతీలలో కనీసం ఈ ఒక పంచాయతీలో కూడా పల్లె పండగ కార్యక్రమం ప్రారంభం కాకపోవడం పట్ల అధికారుల పనితీరును దుయ్యబడుతున్నారు. రాష్ట్రమంతటా పంచాయతీల ద్వారా పల్లెల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన పల్లె పండుగ కార్యక్రమం చీపురుపల్లి మండలంలో ఉందా లేదా అంటూ పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర సాగునీటి పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై
అనకాపల్లిలో జరిగే ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రేగిడి: పాలకుల నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర వెనుక నెట్టివేయబడుతుందని అన్ని వనరులు ఉన్నప్పటికీ అల్లుడు నోట్లోసేని ఉందన్న చందంగా రాష్ట్రంలో పాలిస్తున్న పాలితులు ఎవరైనాప్పటికీ ఉత్తరాంధ్రలో ఉన్న వ్యవసాయ కూలీలను చిన్న, సన్న కారు రైతులను అభివృద్ధి చెందిన ఉభయ గోదావరి, కృష్ణ,గుంటూరు వంటి జిల్లాలలో కూలీల కొరతను తీర్చడానికి ఉత్తరాంధ్రాను అభివృద్ధి కానివ్వకుండా అడ్డుకుంటున్నారని సంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పాలకుల నిర్లక్ష్య వైఖరి పై విరుచుకుపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రాంతీయ రైతు సదస్సు కరపత్రం సంకిలి గ్రామంలో సంఘం విజయనగరం జిల్లా అధ్యక్షులు నారు జనార్దన్ రావు తో కలిసి అప్పలనాయుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి సాగునీటి వనరులు కలిగిన ఉత్తరాంధ్ర నేడు వర్షాల కోసం ఎదురుచూడాల్సిన దీనస్థితికి పాలకులు నెట్టేసారని ఉదాహరణకు సాయన్న చానలే అన్నారు. అదే సందర్భంలో వంగర మండలంలో తోటపల్లి పాత కాలవ నుండి సుమారు 4000 ఎకరాలకు సాగునీరు అందడం లేదని వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన కొత్తవలస, బంగారు వలస, కొప్పరవలస,రుషింగి తలగాం, శివ్వం తదితరు గ్రామాల్లో పంటలు ఎండిపోతున్నాయని నీరు ఇచ్చే నాధుడే లేరని ఆయన పాలకుల విధానంపట్ల మండి పడ్డారు. బాబు జగజ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉత్తరాంధ్ర హక్కని సుమారు 8 లక్షల ఎకరాలు సాగు నీరు 1200 గ్రామాలలో 30 లక్షలమంది ప్రజలకు తాగునీరు కల్పించే సౌలాభ్యమున్న ప్రాజెక్టుకు కావలసిన నిధులు మంజూరు చేయటానికి పాలకులకు చేతులు రావడంలేదని దీన్ని సాధించుకోవడం మన హక్కని ఆయన తెలిపారు.తోటపల్లి కుడి ప్రధాన కాలువ నుండి రేగిడి ఆమదాలవలస మండలంలో గల లచ్చన్నవలస, తోకలవలస, బూరాడ, తదితరు గ్రామాలకు చుక్కనీరు కూడా అందరం లేదని,మరి మద్దువలస రిజర్వాయర్ క్రింద ఆయకట్టు పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదని, తారకరామా తీర్థసాగరం రిజర్వాయర్ నిర్మాణం ఎక్కడి వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తరాంధ్ర రైతాంగం తరఫున గొంతెత్తి పాలకులను నిలబెట్టాలన్నారు. పాలకులపై ఒత్తిడి తీసుకురావడానికి ఉత్తరాంధ్ర రైతంగ హక్కులు కాపాడదానికి అనకాపల్లిలో జరిపే సదస్సుకు పెద్దఎత్తున రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీ కౌలు రైతుల సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి,సంఘం నాయకులు మక్కా గురునాయుడు, ధర్మాన రాములు,సూర్యనారాయణ పాల్గొన్నారు.

అమ్మవారు ప్రజలందరిని చల్లగా చూడాలి

బొత్స సత్యనారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారు ప్రజలందరినీ చల్లగా చూడాలని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సమేతంగా మంగళవారం ఉదయం అమ్మవారిని దర్శించుకుని, పట్టు వస్త్రాలను సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు, అధికారులు స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొత్స మీడియాతో మాట్లాడుతూ, విజయనగరం జిల్లా, మన ప్రాంతం అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయనతో బాటు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మి, ఇతర కుటుంబ సభ్యులు ఉన్నారు.

ఆదర్శమూర్తి.. డా. ఏపీజే డా. అబ్దుల్ కలాం

ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి జీవిఆర్ క్రీడామైదానం ఆవరణలో ఆశయ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి, ప్రపంచ విద్యార్థులు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక జీవిఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో లిభారతరత్న మాజీ రాష్ట్రపతి డా॥ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి యువత నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆశయసంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ పెద్ద కలలు కనండి వాటిని సాధించండి,జీవితంలో కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలను ఆస్వాదించగలం. ఆయన చెప్పిన మాటలను యువతస్ఫూర్తిగా తీసుకోవాలని. అయన జన్మించిన రోజు ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం గొప్పవరంగా విద్యార్థులు భావించాలని. భారత్ రాష్ట్ర పతి గా దేశానికి సేవలు అందించారని. అయన మరణం కూడా విద్యార్థులకు పాఠలు చెపుతు ఆయన మరణించారు అని అయన లేకపోయిన ఆయన చేప్పిన విషయాలను మనం పాటించాలని అదే అయనకు ఘన నివాలు అవుతుందని అయన వ్రాసిన పుస్తకాలు నేటి విద్యార్థులు యువత చదవాలని అన్నారు. ఇటీవల సాహిత్య రత్న బి.గౌరునాయుడు వ్రాసిన సంపూర్ణ అక్షరయజ్ఞం పుస్తకాలను యువతకు అందజేశారు. కార్యక్రమంలో ఆశయ సభ్యులు రమణ, శంకర్రావు, యువత పాల్గొన్నారు.

ఘనం గా అబ్దుల్ కలాం జయంతి

విశాలాంధ్ర-వంగర: భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ ఆదర్శనీయుడు అని వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ బి ఈశ్వర రావు అన్నారు. మంగళవారం వివేక్ మాస్టర్ మైండ్స్ హైస్కూల్ ఆవరణ లో అబ్దల్ కలామ్ జయంతి వేడుకలు ఘనం గా నిర్వహించారు ఈ సందర్భముగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారత రత్న అబ్దుల్ కలామ్ జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు అబ్దుల్ కలామ్ సమస్త ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన నిరాడంబరుడని క్షిపణి పీతామహుడు గా పేరుగాంచారని అన్నారు..భారత రాష్ట్రపతి గా డాక్టర్ అబ్దుల్ కలామ్ సేవలు మరవలేనివని అన్నారు... జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులు పూలమాలలు తీసి ఘనంగా నివాళులు అర్పించారు ఇందులో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రణాళికతో కూడిన చదువుతో మంచి ఫలితాలు

మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు

విశాలాంధ్ర -వేపాడ: 2024-25 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి చదువుతున్న విద్యార్థి ని,విద్యార్థులు రానున్న సప్లమెంటరీ పరీక్షలకు ప్రణాళికతో కూడిన చదువు చదవడం ద్వారా విద్యార్థులకు మంచి ఫలితాలు సాధించవచ్చని మండల విద్యాశాఖ అధికారి -2 పి. బాల భాస్కరరావు అన్నారు.మండల కేంద్రమైన వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అపార్ జనరేషన్ వేగవంతం చేయాలని సూచించారు.అంతరం 10వ తరగతి విద్యార్దులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం పాటు ప్రతిరోజూ నిర్వహించే సెల్ఫ్ టెస్ట్ లను వినియోగించుకోవాలని, ఇప్పటినుండే సరైన ప్రణాళికతో చదివి మంచి ఫలితాలతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమములో పాటశాల ప్రధానోపాధ్యాయులు ఏస్.ఏస్.వల్లి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో ప్రశాంతంగా విజయనగరం సంబరాలు

విజయనగరం ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలో శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అక్టోబరు 15, సాయంత్రం కన్నుల పండుగ గా ముగిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చేపట్టిన పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు, ముందస్తు భద్రత, జాగ్రత్తా చర్యలు సత్ఫలితాలిచ్చాయి. సిరిమాను వెంబడి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తిరిగి, బందోబస్తు ఏర్పాట్లును స్వయంగా పర్యవేక్షించారు. సిరిమానోత్సవం ముగిసిన తరువాత భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రధాన కూడళ్ళ లో బ్యారికేడ్లును ఒక క్రమ పద్ధతిలో తొలగించి, వారు అన్ని మార్గాలలో వెళ్ళేందుకు అనుమతించారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీసు సేవాదళ్ దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విశేషమైన సేవలందించి, ప్రజల మన్ననలు పొందింది. అదే విధంగా మహిళలకు ఆకతాయిల వేధింపులు లేకుండా, వారిపై నిఘా వేసి, అదుపులోకి తీసుకోవడం, మహిళలకు రక్షణ కల్పించడం సత్ఫలితాలిచ్చింది. ఎటువంటి దొంగ తనాలు జరగకుండా ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రైం బృందాలు పట్టణంలోని రద్దీ ఉన్న ప్రాంతాల్లో కలియ తిరుగుతూ, అనుమానం ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. డివైజ్తో పరిశీలించి, ఎటువంటి చెడు నడత లేదని నిర్ధారణ చేసుకున్న తరువాతనే వారిని విడిచి పెట్టడం కూడా సత్ఫలితాలిచ్చాయి. సిరిమానోత్సవం అనంతరం సిబ్బంది విధుల నుండి వెళ్ళిపోకుండా పోలీసు అధికారులు చర్యలు చేపట్టి, తమకు కేటాయించిన స్థానం వద్దనే ట్రాఫిక్ రెగ్యులేషన్కు ప్రత్యేక చర్యలను పోలీసుశాఖ చేపట్టడం కూడా సత్ఫలితాలిచ్చింది.. సిరిమానోత్సవం సజావుగా, ప్రశాంత వాతావరణంలో ముగియుటకు అన్ని వర్గాల ప్రజల తమ వంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విద్యుత్, అటవీ, ఆరోగ్య, మున్సిపల్, ఫైర్, రెవెన్యూ, దేవాదాయ మరియు ఇతర శాఖలు సమన్వయంతో పని చేసాయన్నారు. అదే విధంగా ప్రజలు, పాత్రికేయులు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బంది తమ వంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించారని, వారందరికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి దొంగతనాలు జరగకుండా భక్తులను పోలీసు కంట్రోల్ రూం నుండి సిసి కెమెరాలను పరిశీలిస్తూ, ఎప్పటికప్పుడు సంబంధిత పోలీసు అధికారులను, ప్రజలను అప్రమత్తం చేయడం, పోలీసులు మఫ్టీలో పహారా కాయడం, అనుమానితుల వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతో చెక్ చేసి, వారు పాత నేరస్థులా? కాదా? అన్న విషయం నిర్ధారణ కావడంతో ఎటువంటి దొంగతనాలు జరగలేదు. అన్ని ముఖ్య కూడళ్ళలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను తాత్కాలిక ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్కు అనుసంధానం చేయడంతో సిసి ఫుటేజులను కమాండ్ కంట్రోల్ నుండే జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి. సౌమ్యలత, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు పర్యవేక్షించారు. సిసి కెమెరాల ఫుటేజులు పరిశీలించి, రద్దీని బట్టి, మార్గాలను మళ్ళించడం జరిగింది.బందోబస్తు, భద్రత ఏర్పాట్లును జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తోపాటు, అదనపు ఎస్పీలు పి. సౌమ్యలత, ఎల్.మోహనరావు, డిఎస్పీలు ఎం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, ఎం. వీరకుమార్, ఎస్.రాఘవులు, ఎస్. కాళిదాసు, జి.యు.కె.ఎల్.వి. సుబ్బరాజు, పి.నాగేశ్వరరావు, బి. సీతారాం, ఎస్బీ సిఐలు ఎవి లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, పలువురి సిఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది బందోబస్తును పర్యవేక్షించి ఆయా ప్రాంతాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులను అప్రమత్తం చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడగలిగామని, పోలీసుశాఖకు సహకరించిన జిల్లా ప్రజానీకానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరికి అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం: కరస్పాండెంట్ తారకేశ్వరరావు

విశాలాంధ్ర-రాజాం: జ్ఞానజ్యోతి విద్యాలయంలో అబ్దుల్ కలాం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్యకుమార్, కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వరరావు మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పేదరికం కష్టాలు ఎన్ని ఉన్నప్పటికీ, విలువలతో కూడిన విద్యను అభ్యసించి శ్రమిస్తే విజయం మనల్ని వరిస్తుందని నిరూపించిన మహానుభావుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారని, పేపర్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించి దేశం గర్వించేలా అత్యంత గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగి దేశ రక్షణ కోసం ఎంతో శ్రమించి, దేశ ప్రథమ పౌరుడు రాష్ట్రపతిగా ఎదిగి, ఎంత మాత్రం అహంకారం లేకుండా అత్యంత వినయంతో ఎల్లవేళలా విద్యార్థిగా నేర్చుకుంటూ గురువుగా తన జీవిత చివరి క్షణం వరకు విద్యార్థులకు జ్ఞాన బోధ చేస్తూ కోట్ల మందికి ఆదర్శంగా నిలిచి చిట్టచివర విద్యార్థులతో ప్రసంగిస్తూ శరీరాన్ని విడిచిపెట్టినప్పటికి, ఎప్పటికీ చిరంజీవిగా దేశ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న కలాం గారిని ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరూ తాము ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జ్ఞానజ్యోతి కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వరరావు, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, కె.ఉమాదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సత్ఫలితాన్నిచ్చిన ముందస్తు చర్యలు

విశాలాంధ్ర విజయనగరం అర్బన్ : పైడితల్లమ్మ సిరిమాను జాతర మహోత్సవానికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి. నల్లనయ్య చేపట్టిన ముందస్తు చర్యలు సత్ఫలితాలను ఇచ్చిందనే చెప్పాలి.ముఖ్యంగా పారిశుధ్య పరంగా ప్రజలకు విశేష సేవలు అందాయి. పారిశుద్ధ్య పరంగా సిరిమానోత్సవ సమయంలో ఎప్పటికప్పుడు పరిశుభ్ర పెరిగేందుకు రోజువారి సిబ్బందితో పాటు అదనంగా 430 మందిని నియమించడంతో వెనువెంటనే పారిశుధ్య కార్యక్రమాలు జరిగాయి. అలాగే నగరమంతా వీధి దీపాలు వెలిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రధాన జంక్షన్లు విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఇవన్నీ జాతరకు విచ్చేసిన భక్తులకు ఆనందాన్ని కలిగించాయనే చెప్పాలి. సిరిమాను తిరిగే సమయంలో సిరిమాను పై వి సిరే అరటిపళ్ళు వెనువెంటనే తొలగించే ఏర్పాట్లు చేపట్టి వెంటనే బ్లీజింగ్ పౌడర్ ను చల్లారు. దీంతో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా పరిశుభ్రంగా మారింది. దీంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన బయో టాయిలెట్లను భక్తులు వినియోగించుకున్నారు. అలాగే వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన మంచినీటి పంపిణీ కేంద్రాల ద్వారా అనేకమంది భక్తులు తాగునీటి సౌకర్యాన్ని పొందారు.

అనారోగ్య బాధితునికి మన నేస్తం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడ గ్రామానికి చెందిన మన వేపాడ - మన నేస్తం సంస్థ సభ్యులు గ్రామంలో తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న గుంపాన అప్పలనాయుడుకు రూ. 5వేలు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు.మన వేపాడ-మన నేస్తం సంస్థ గ్రామంలో అనేకమంది అభాగ్యులకు ఇప్పటికే ఆర్థికంగా ఆదుకున్నారు.వీరి సేవలు పట్ల గ్రామస్తులతో పాటు బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శానాపతి దేముళ్ళ, గొర్లె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కెఆర్ పేట పాఠశాల సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కె ఆర్ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి జి. జగదీశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు, విద్యార్థుల ప్రార్థన, తెలుగు, ఇంగ్లీష్ చదివించడం, రాయించడం, అంకెలు, సంఖ్యలు,చతుర్విధ ప్రక్రియలు చేయించారు.అలాగే వర్క్ బుక్స్ పరిశీలించి.విద్యా బోధనలో టి.ఎల్.ఎం విరివిగా వినియోగించాలని సూచించారు.మధ్యాహ్నం భోజనం పథకం ఏజెన్సీ, నిర్వాహకులను,ఆయాలను కలసి తగు సూచనలు సలహాలు అందించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని ఆయాకు సూచించారు.పాటశాల టాయిలెట్స్,పాటశాల పరిసరాలు,తరగతి గదులను ప్రతిరోజూ శుభ్రం చేయాలని సూచించారు.

అమ్మవారి ఘటాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న గ్రామ దేవత ఉత్సవాలు సందర్భంగా తిరువీధిలో అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, పట్టణ అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు,నల్ల శ్రీనివాసరావు, నీలకంతేశ్వర యాదవ్, కరణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశేష ప్రజాదరణ పొందుతున్న ఆఖిల భారత డ్వాక్రాబజారులో వస్తువుల ప్రదర్శన

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : పట్టణంలో విశేష ప్రజాదరణ పొందుతున్న అఖిల భారత డ్వాక్రాబజారులో వస్తువుల ప్రదర్శన మరియు అమ్మకాలు రోజురోజుకి పెరుగుతున్నాయి. విజయనగరంలో ఈ నెల 11 నుండి నిర్వహిస్తున్న ఈ బజారులో ఇంతవరకు 3.23 కోట్లు వ్యాపారం జరిగింది. వివిధ రకాల అలంకార వస్తువులు, హస్తకళలు, చేనేత వస్త్రాలు, దుస్తులు తినుబండారాలతో ఈ ప్రదర్శన అన్ని వర్గాలను ఆకట్టుకునేలా కొనసాగుతుంది 18 రాష్ట్రాల చెందిన మహిళా సంఘాల వారు 254 స్టాల్స్ లో 289 మంది యొక్క ఉత్పత్తులు ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా డ్వాక్రాబజారు ప్రాంగణంలో ఆహ్లాదం కలిగించేందుకు మన సంస్కృతి సాంప్రదాయాలు అందరికీ చాటి చెప్పేందుకు ప్రతీ రోజు సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డి.ఆర్.డి.ఏ. పథకసంచాలకులు శ్రీ ఏ.కళ్యాణ చక్రవర్తి గారు తెలియజేసారు.ఈ రోజు ఉదయం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.శ్యాం ప్రసాద్, ఐ.ఏ.యస్., గారు డ్వాక్రాబజారులో ఏర్పాటు చేసిన స్టాల్స్ అన్నింటిని పరిశీలించి డ్వాక్రా మహిళలతో ముచ్చటించి సంతోషం వ్యక్తం చేయడం జరిగినది. పార్వతీపురమన్యం జిల్లా సీతంపేట నుండి వచ్చిన వెదురు ఉత్పత్తులతో తయారు చేసిన పూల కుండీలను, మిల్లెట్స్ అమ్మకాలు గురించి అడిగి తెలుసుకొని ఆనందం వ్యక్తం చేయడం జరిగినది, అయనతో పాటు నాబార్డ్ డి.డి.యం. శ్రీ టి.నాగార్జున గారు హాజరు కావడం జరిగింది. ఆర్థిక భరోసా కల్పించేందుకు ఏర్పాటు చేసిన అఖిల భారత డ్వాక్రా బజార్ సందర్శకులతో కళకళలాడుతుంది. ఎటు చూసినా ఆకర్షించే బొమ్మలు, వివిధ రకాల పచ్చళ్ళు, జ్యుయలరీ వస్తువులు, అటవీ ఉత్పత్తులు, వెదురు వస్తువులు, ఎటుకొప్పక బొమ్మలు, ఆత్రేయపురం పూతరేకులు, మాడుగుల హాల్వా, కాకినాడ కాజా, హెర్బల్ ప్రొడక్ట్స్ మరియు చిరుదాన్యాలతో తయారు చేసిన వంటకాలు ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగినది.పైడితల్లి అమ్మవారి పండగ వేళ %-% వస్త్రాలు , గృహోపకరణాలు కోసం కాళ్ళరిగేలా షాపులు చుట్టూ తిరగాల్సిన పని లేకుండా వందల రకాల ఉత్పత్తులు ఒకే చోట లభ్యం కావడం వలన సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అరుదుగా దొరికే అనేక వస్తువులు ఇక్కడ స్టాళ్ళలో ఆకట్టుకుంటున్నాయి. బయటి మార్కెట్లో ధరలతో పోలిస్తే ఇక్కడ చవకగానే వస్తువులు దొరుకుతున్నాయని సందర్శకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సద్భావ టీం ఆధ్వర్యంలో " కమ్యూనిటీ ఫ్రిడ్జ్"

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం లో సద్భావ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా స్థానిక స్వయం భూ వినాయకుడు దేవస్థానం ఆవరణలో " కమ్యూనిటీ ఫ్రిడ్జ్" ఏర్పాటు చేసినట్లు సేవా గ్రూప్, సి.డి.వి.ఎం. కమ్యూనిటీ ఫౌండేషన్ అడ్మిన్ కొప్పాక రాజేష్, వినాయకుని గుడి ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దీని ఉద్దేశ్యం మనలో మనం, మనకు మనం గా సేవ చేయాలి అనే సంకల్పంతో మీ పుట్టిన రోజు, పెళ్లి రోజు వంటి ఏ కార్యక్రమం అయినా మన చుట్టూ వుండే మరో పది మందికి ఆహారాన్ని ఉచితంగా అందించాలనే ఆశయానికి ఈ కమ్యూనిటీ ఫ్రిడ్జ్ ఉపయోగపడుతుంది అన్నారు. అలాగే మన ఇళ్లల్లో జరిగే శుభ కార్యాలు, ఫంక్షన్లు లో, రెస్టారెంట్ లోనూ తినే ఆహారం మిగిలిపోయి, దానిని ఏమి చేయాలో తెలియక వృధాగా పెంట మీద చెత్తగా పారేస్తాం,.... అలా వృధా కాకుండా మిగిలిన ఆహార పదార్థాలు ఈ కమ్యూనిటీ ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచి, ఆకలి గొన్న వారికి ఆయా ఆహార పదార్థాలు ఉచితంగా అందిస్తామన్నారు. ఈ ఫ్రిడ్జ్ లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచడానికి, లేదా ఫ్రిడ్జ్ లో ఆహార పదార్థాలు ఉచితంగా తీసుకోవడానికి అందరికీ అందుబాటులో బి.ఎన్. రోడ్డు లో గల వినాయకుని ఆలయం వద్ద వుంటుందని తెలియజేసారు. మిగిలిన వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ లు.: 9247799213, 9985045010, 7842799881.

ప్రకృతి వ్యవసాయం,పశువుల్లో వచ్చే వ్యాధులపై అవగాహన

మర్రిపాలెం, గోకివాడ గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో మర్రిపాలెం, గోకివాడ గ్రామాలలో సోమవారం నాడు వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సి. సుమంత వరి పంటలో యాజమాన్య పద్ధతులు,ప్రకృతి వ్యవసాయం, పశువులలో వచ్చే వ్యాధులకు సంబంధించి టీకాలు,కిసాన్ క్రెడిట్ కార్డులపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్,కనకరత్నం,హైమవతి, ఫిషరీస్ అసిస్టెంట్-రోహిణి కుమార్,జి.వి.రమణ, యార్డు అసిస్టెంట్ (ఎఎంసి),చిట్టిబాబు,నాగేశ్వర రావు,ఎహెచ్ఏలు, రామారావు,ఎమ్ పి ఈ ఒ సరోజిని,గోకివాడ గ్రామ సర్పంచ్ నీరుకొండ సూర్యనారాయణ,వి ఎ ఎలు, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఘనంగా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు.మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం వాడ్రాపల్లిలో ఆయన చిత్రపటానికి యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్,కూటమి నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,జనసేన మండల అధ్యక్షుడు టెక్కలి పరశురామ్,ఎంపీపీ మళ్ల జయలక్ష్మి,మాజీ ఎంపీపీ ఆదారి మంజు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు,దాడి ముసలి నాయుడు,అనకాపల్లి పార్లమెంటరీ రైతు ఉపాధ్యక్షుడు మళ్ల వరాహ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలి

విశాలాంధ్ర-కె కోటపాడు: రైతులు మేలైన యాజమాన్య పద్ధతులను పాటించి అధిక నాణ్యమైన దిగుబడులను పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు . మంగళవారం ఈ మండలం వారాడ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్ర మంలో మాట్లాడారు. వేరుశనగ పంటకు జిప్సమ్ ను ఎకరానికి 200 కెజిలు వెయ్యాలని దానివల్ల గింజలు పెరిగి నూనె శాతం పెరుగుతుందన్నారు . అలాగే పంటలను పురుగుల నుండి తెగుళ్లనుండి రక్షించుకోవాలంటే ఎర పంటలను గట్లు మీద వేసుకోవాలని సూచించారు, అలాగే ఈ పంట సోషల్ ఆడిట్ జాబితా లను అన్ని రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని రైతులు వారి వివరాలు చూసుకువాలని అన్నారు . ప్రభుత్వం సబ్సిడీ పై ఇస్తున్న డ్రిప్ స్ప్రింకలర్ పరికరాలను రైతులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ ఏఈఓ లైలా దేవి వెటరినరీ డాక్టర్ డాక్టర్ ఎర్నాయుడు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ నరసింహ మూర్తి మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు నేటి తరం అబ్దుల్ కలాంని స్ఫూర్తిగా తీసుకొని ఈ దేశానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డి ఎల్ డి ఓ ఉదయశ్రీ ఈ ఓ ఆర్ డి పంచాయతీ కార్యదర్శులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

కోణం, శిరిజాం గ్రామాలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని కోణం శిరిజాం గ్రామాలలో యంఏఓ యం రమాదేవి ఆధ్వర్యంలో పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ముడత పొడతెగులు వాటి లక్షణాలు నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చలుగు ఈశ్వరమ్మా సిబ్బంది సుదీర్ వర్మ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన



విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలం లోని రాజాం చిట్టయ్య పాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి బి.భాస్కరరావు ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని చేపట్టారు. పంట పొలాలలో కొన్నిచోట్ల పొడ తెగులు గుర్తించామని వాటి నివారణకు హెక్సా కొనేజల్ 2ఎంఎల్ ఫర్ లీటరు నీటిలో పిచికారి ద్వారా నివారించవచ్చని అధికారి తెలిపారు కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.